ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74903
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ** Regd. A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి 5 : సంచిక 95 * సికిందరాబాద్ 5-1-1965 మంగళవారం * 6 పేజీలు : 7 పైసలు

ఆంధ్రభూమి చందారేట్లు

	పేజీంటు ద్వారా రు.	కోట్టు ద్వారా రు.	విడుదలకు ద్వారా రు.
సంవత్సరానికి	30.60 —	30.00 —	38.00
అర సంవత్సరం కి	15.30 —	16.00 —	20.00
మూడు నెలలకు	7.65 —	8.50 —	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకెలవరకు కాలం అంకెకు 4 00
కంట్రాక్టు 100 అంకెలు 12 పేజీలకు " 3 00
కరెన్సీ, బాండ్లు, కోర్టు నోటీసులు " 6.00
కరెన్సీ అడ్వర్టైస్మెంట్లు " 4 00

అడ్వర్టయిజ్‌మెంట్లు మేనేజర్ ఆంధ్రభూమి సికింద్రాబాద్ (బం 3) వివరాలకు

కేంద్రోద్యోగులకరువుభత్యం 7-50 మొదలు 69 వరకు హెచ్చింపు

దాస్ కమిషన్ సిఫార్సులు కొన్నింటిని ప్రభుత్వం ఆమోదించినట్టు ప్రకటన

గత అక్టోబర్ నుండి నిర్ణయాల అమలు: అదనంగా 31 కోట్ల రూపాయల వ్యయం

న్యూఢిల్లీ జనవరి 4

దాస్ కమిషన్ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా అంగీకరించడంతో సుమారు 21 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులకు లభించే నెలసరి కరువుభత్యం 7 రూపాయల 50 పైసల నుండి 69 రూపాయల వరకు పెరుగుతుంది.

ఈ పెరుగుదల గత సంవత్సరం అక్టోబరు 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది. నెలసరి జీతం 600 రూపాయల వరకు ఉన్న ఉద్యోగస్తులందరికీ ఈ పెరుగుదల వర్తిస్తుంది. నెలకు 600 రూపాయల నుండి 699 రూపాయల వరకు జీతం లభిస్తున్న వారికి కూడా కొన్ని పర్దుబాట్లు చేయబడ్డాయి.

ఈ పెరుగుదల మూలంగా కేంద్ర ప్రభుత్వానికి పాలిక అదనంగా 30 కోట్ల 78 లక్షలరూపాయలు ఖర్చు అవుతుందు రక్షణశాఖ సిబ్బంది దీనిలో చేర బడలేదు.

కరువుభత్యంలో పెరుగుదల వివరాలు.

గత సంవత్సరం అక్టోబరు ఒకటవ తేదీ నుండి నెలకు

70 రూపాయలనుండి 109 రూపాయలు వరకు జీతం లభించే వారికి 28 రూపాయలు (7-50)

110 రూపాయలనుండి 149 రూపాయల వరకు జీతం లభించే వారికి 42 రూపాయలు (16-00)

150 రూపాయలనుండి 209 రూపాయలవరకు 54 రూపాయలు (12-00)

210 రూపాయలనుండి 296 రూపాయల వరకు 66 రూపాయలు (16 రూపాయలు)

300 రూపాయలనుండి 399 రూపాయల వరకు 66-00 రూపాయలు (16 నుండి 40 రూపాయల వరకు)

400 రూపాయలనుండి 599 రూపాయలవరకు 70 రూపాయలు 50 రూపాయలు నుండి 49 రూపాయల వరకు) కరువు భత్యం లభిస్తుంది

(బ్రాకెట్లలోని అంకెలు అక్టోబరు 1వ తేదీనుండి అమలులోకివచ్చిన కరువు భత్యం పెరుగుదలను సూచిస్తాయి.)

జీవనవ్యయ సూచి ప్రకారం పెంచబడిన కరువు భత్యంలో మొదటివర్గంలోని పెరుగుదల 90 శాతం. రెండవ వర్గంలోని పెరుగుదల 80 శాతం, మూడవ వర్గంలోని పెరుగుదల 80 శాతం, నాలుగు ఐదు వర్గాలలో పెరుగుదల 70 శాతం అరవ వర్గంలో పెరుగుదల 40 శాతం ఉన్నాయి.

ఐక్యరాజ్య సమితి నుండి పైదొలగిన అనంతరం దురాక్రమణ చర్యలకు ఇండోనేషియా తోడ్పడవచ్చని, మలేషియావంటి చిన్న రాజ్యాలకు ప్రమాదం వెలకొన్నదని ఉపప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ పేర్కొంటారు.

ఈ తిప్పివైన పరిణామం దృష్ట్యా అవసరమైతే అదనపు బలాలను పంపి పలువిధాలా మిత్ర రాజ్యాలను కోరాలని ఇండోనేషియా భారీ ఎత్తున దాడి దేశపథంలో అత్యవసరపరిస్థితిలోకి మళ్ళి తోడ్పడవలసివచ్చిన ఐక్యరాజ్య సమితిని కోరాలనీ పైనికశక్తిని పెంచుకోవాలని మలేషియా మంత్రివర్గం నిర్ణయించింది.

ఇది ఇలా ఉండగా సింగపూర్ పోలీస్ట్రూప్ దళాన్ని బ్రిటన్ పంపింది హాంకాంగ్‌కి పద్దతి దళాన్ని తరలిస్తున్నది బ్రిటన్‌కు చెందిన ఆరు నౌకలు సింగపూర్ నుండి బయలు దేరాయి ఒక విమాన వాహక నౌక కూడా బయలు దేరింది

రోడ్డు, సంకేతాలను ధ్వంసం చేసి తిరిగి ఇండోనేషియాకు వెళ్ళిపోవడం తమ కార్యక్రమాని లోగడ మలేషియాకు వచ్చిన ఇండోనేషియా పారాట్రూప్ దళ సార్జంట్ నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు ఆయనతోపాటు లోగడ తొమ్మిది మంది ఇక్కడకు వచ్చారు తాము ఇండోనేషియానుండి పద్నాలుగు రోజుల క్రితం

పంచాంగం

మంగళవారం జనవరి 5

వ్యక్తిగత చాంద్రమాన రోధికృత సంవత్సర పుష్య శుక్ల విదియ ఉదయం 7-48 నిముషాలవరకు తదుపరి తదియ శ్రవణం రాత్రి గం॥ 12-10నిముషాలవరకు తత్పశ్చాత్ ధనిష్ఠ వర్జ్యం రాత్రి గం॥ 2-34 నిముషాలనుండి గం॥ 4-28నిముషాల వరకు.

ఉదయము ప్రభుత్వోద్యోగులతో సంప్రదించుటకు ఉద్యోగ ప్రయత్నములకు ప్రయాణములకు. అర్థి సంబంధ విషయములకు సంగీత కాలక్షేపాలకు సాయం సమయములు స్థిరాస్తి వ్యవహారాలకూ ఉద్యోగ ప్రయత్నములకూ, గృహ భూకంపాల విషయములకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి, స్టాకులు పెట్లు తర పెచ్చును. బంగారమూ మూలలు, మూలికలు. ప్రతి అవసరాల యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం, 5 జనవరి 1965

మిస్ జిన్నా ఓటమి

పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఎన్నిక

ఫలితాన్ని అయూబ్ ఖాన్ విజయంగా పేర్కొనడంకంటే ఫాతిమాజిన్నాఓటమిగావర్ణించడం యుక్తం. మిస్ జిన్నా దారుణంగా ఓడిపోయింది. ఆమెకు అండగా నిలిచి తమ యావచ్ఛక్తులూ ధారపోసి కృషిచేసిన ఐదు ప్రతిపక్ష పార్టీల నాయకులుఅయూబ్ ఖాన్ పాటికి అగలేక పోయారు. వోట్ వ్యత్యాసం చూస్తే ప్రతిపక్ష పార్టీలు కేవలం ధూళి రేపారుగాని వాళ్లకు నిజమైన బలం లేదని తేలిపోయింది. వాళ్లంతా వోటర్లకు పాపుభూతి ఉన్నప్పటికీ నియంతను తలుచుకుని భయపడిపోయారు. లేక, అత్యధిక సంఖ్యాకులకు అయూబ్ పరిపాలనపట్ల నిజంగా సంతృప్తి ఉండవచ్చును. ఇదమిత్థంగా ఏదీ చెప్పలేము.

అలా అనుకోవడానికి కారణాలున్నాయి. ఎన్నికల ఫలితం ఒక్కటి స్పష్టంచేసింది. పాకిస్తాన్‌లోని యథార్థ పరిస్థితులను తెలుసుకోవడంలో మన వార్తా సంస్థలు విఫలమైనాయి భారీవి తికలప్రత్యేక ప్రతినిధులు విఫలమైనారు రాజకీయ పరిశీలకులు అంతకన్న విఫలమైనారు. యథార్థాన్ని అంచనా వేయగలిగే సాధన సామగ్రి మనవద్ద కొరవడింది ఫాతిమాజిన్నా గెలుస్తుందని ఎవరూ ఖచ్చితంగా అంచనా వెయ నిమాట నిజమే; కాని ఆమెకు ఎక్కువగా సహకారం లభిస్తున్నదనే అభిప్రాయాన్ని కలిగించి విధంగా వార్తలను, వ్యాఖ్యలను అందించారు ఒక రకమైన భ్రాంతిలో తామువడి. మిస్ జిన్నా గెలవడానికి అవకాశం లేకపోలేదనే అభిప్రాయాన్ని కలిగించారు లేని ధూళి వెనుకనున్న యథార్థాన్ని చూడలేక పోయారు

ఇక్కడొక అంశాన్ని స్మరణకు తెచ్చుకోవలసి ఉంది. మన జాతీయ వార్తా సంస్థలు. భారీ పత్రికల వార్తా సేకరణ సాధనాలు అమాటకొస్తే కేంద్రప్రభుత్వ శాఖలు-మన యిరుగుపొరుగు దేశాలలో ఏంజరుగుతున్నదో సమాచారం సేకరించాలనే ప్రయత్నం చెయ్యవు దృష్టిని ఎంత సేపూ పాశ్చాత్య దేశాలపైన కేంద్రీకరిస్తాయి. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు జర్మనీ-వగైరా దేశాలలో మారు మూలల కూడా అనుక్షణం ఏమి జరుగుతున్నదో ప్రతిక్షణం మనకు తెలియచేస్తూంటాయి. అవే మనకు పొరుగు దేశాలై పూర్వుస్థానాయి. నిజంగా యిరుగుపొరుగుదేశాలైన పాకిస్తాన్, నేపాల్, బర్మా మొదలైన దేశాలు ఎక్కడో దూరంగా ఉన్నట్లు అనిపిస్తుంది ఇక కరబ్బోడియా. లావోస్ వియత్నామ్ మొదలైన దేశాలగురించి అసలేమీ తెలియదు ఉత్తరధ్రువంకంటె దూరంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అదీ మన పరిస్థితి.

ఇంకొక విశేషం.చెప్పాలో, పాకిస్తాన్‌లో పరిణామాలగురించి వార్తలు మనకు పారిస్, లండన్, న్యూయార్క్ నగరాల నుండి అందుతాయి! మనదీ అనుకునే అంతర్జాతీయ వార్తా సంస్థకు మనదేశం నోచుకోలేదు. పాశ్చాత్య వార్తా సంస్థలు అందించే పాక్షిక వార్తలే మనకు శరణ్యం!

అందువల్ల పాకిస్తాన్ ఎన్నికల స్థితిగతుల గురించి మనకు సరియైన సమాచారం అందక పోవడంలో ఆశ్చర్యం లేదు

పోగా, అయూబ్ గెలిచినా, ఫాతిమాజిన్నా గెలిచినా మనకొక్కటే; మిస్ జిన్నా ఓడిపోవడం పాకిస్తానీయుల దురదృష్టం. అయూబ్ నియంతృత్వంకంటే ఇప్పటోళ్లు బైటపడలేరని తేలిపోయింది అంతేగాని మన సంబంధాలలో మార్పులుండవు. ఇప్పుడున్న ఉద్రిక్తతలతోనే కుస్తీ పట్టవలసివస్తుంది మిస్ జిన్నా గెలిస్తే ఇండో-పాక్ ఉద్రిక్తతలు తగ్గించే ప్రయత్నాలు జరిగియుండేవనుకోవడం శుద్ధ భ్రాంతి; ఎన్నికల ప్రచారంలో మిస్ జిన్నా చేసిన ఇండియా ద్వేష ప్రచారం అయూబ్ ప్రచారం కంటెకొంచెంఎక్కువమోతాదులోనే ఉంది. ఈ అంశాన్ని లోగడ మేము పేర్కొనినా ఆమె ఉపన్యాస భాగాలను ఉదహరించాము కూడా కాశ్మీర్‌ను "పూర్తిగా" స్వాధీనం చేసుకోవడంలో అయూబ్ కాశ్మీరం చేస్తున్నాడని ఆమె ఆరోపించింది! ఎవరు గెలిచినా మనకు ఒరిగేదేమీ లేదు. గెలిచిన వ్యక్తికి అభినందనలు పంపడమే మన కర్తవ్యం. ఆ పనే ప్రధాని శ్రీ లాల్ బహదూర్ చేశారు.

అయూబ్ నియంతృత్వాన్ని తొలగించాలనుకునే వర్గాలు పాకిస్తాన్‌లో లేకపోలేదు వాటిని కూడదీసి ఫాతిమాజిన్నా యథాశక్తి ధైర్యంగా పోరాడింది. కాని ఓడిపోయింది. ప్రజాస్వామ్య పద్ధతులలో మిలిటరీ నియంతను ఓడించడం అసంభవమని యింకొక్కసారి రుజువైంది. ఆ సత్యాన్నే యింకొక విధంగా చెపుతూ, రాజ్యాంగ విరుద్ధమైన ప్రక్రియలను ప్రయోగించే ప్రభుత్వాన్ని రాజ్యాంగ బద్ధమైన పద్ధతులలో మార్చగల్గడం కుదరదని పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకు డొకాయన నిటూర్చాడు.

సుకర్ణో బెదిరింపు

ఇండోనీషియానియంతసుకర్ణో

ఏకంగా ఐక్యరాజ్యసమితినే బెదిరించి పాడలగొట్టడానికి ప్రయత్నిస్తున్నాడు సమితి సభ్యత్వానికి ఇండోనీషియా రాజీనామా చేసిందని,చేస్తుందని బెదిరిస్తున్నాడు. కారణం? మలేషియాకు భద్రతా సమితి సభ్యత్వం లభించింది మలేషియా సమాఖ్యమనిచిన్నం చేయడానికి "ప్రతిజ్ఞ" పట్టిన సుకర్ణోకుఅది ఆగ్రహం కలిగించింది. అంచేత సమితి నుండి వైదొలగుతానంటున్నాడు! ఐక్యరాజ్యసమితి కూడా తన కనుసన్నలలో మెలగాలనితనిఆహంకారం!

ఇండోనీషియా వైదొలగితే సమితికినష్టమనుకోవడం సుకర్ణోఅహంకారానికి పరాకాష్ఠ. అంతకే మలేషియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్, "పీడవదిలిపోయింది"- అని వ్యాఖ్యానించాడు. ఇంతకూర్చొని జీవామావ్రశాన్ని అందించలేదు. వాని ఉదాసనీ, అందిస్తాననీ బెదిరింపు! అదొక "స్టంటు"!

సుకర్ణో వైఖరినిసమర్థించేవారు ఎవరూ ఉండరు.ఇండోనీషియానిష్క్రమిస్తే సమితికలగబోయే నష్టమేమీ ఉండదు. బెదిరింపుగర్హనీయం; నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసిందని సమితి సెక్రటరీ-జనరల్ ఉథాంట్ కోరడంలో అర్థముంది అతని స్థానం వేరు అందరికన్న ముందుగా ఇండియా ప్రభుత్వం తన విచారాన్ని వ్యక్తపరచడం దేనికో అర్థం కాదు ఇంతవరకూ ఏ ఒక్క దేశమూ తన అభిప్రాయాన్ని వెలువరించలేదు అందరూ పరిస్థితిని గమనిస్తున్నారు. ఎవరికీ లేని తొందర మన కేంద్ర ప్రభుత్వానికి కానికి? ఢిల్లీ ప్రభుత్వ వర్గాలవారు ఇర్రోల్లో నిర్ణయానికి బాధపడుతున్నారట. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆశిస్తున్నారట. అంతర్జాతీయంగా చిన్న గాలి రెమ్మ వీస్తే చాలు - మరుక్షణమే మన ప్రభుత్వం అనుస్పందిస్తుంది; తన అభిప్రాయాన్ని తపీమని ప్రకటిస్తుంది అ చురుకులో సూరో వంతు దేశీయ సమస్యలపట్ల ఉంటే ఎంత బాగుండును!

మలేషియాతో మనకు దృఢతర మైత్రి ఉంది ఆగ్నేయాసియాలో తుమకు అబుల్ రహమాన్ ఒక్కడే మనకు నిజమైన స్నేహితుడు. అతడి శత్రువైన సుకర్ణోమనల్ని పెక్కుపార్లు పరాభవించాడు. మన ప్రభుత్వం యింత అర్జంటుగా ప్రతిస్పందించాలా? పరిణమిస్తుందో నిరీక్షించిచూసే ఓర్మి కూడా లేదా?

తాత్కాలిక సహాయం కోసం సిమెంటు కార్మికుల అభ్యర్థన

మంచిర్యాల, జనవరి 4

సిమెంటు కార్మికులకు నెలకు 40 రూపాయల వంతున తాత్కాలిక సహాయం మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ, రెండవ సిమెంటు పరిశ్రమలోర్డు సైర్నస్‌కు విజ్ఞాపన పత్రాన్ని మంచిర్యాల సిమెంటు వర్కర్స్ సిబ్బంది యూనియన్ ఇండియన్ నేషనల్ సిమెంట్ వర్కర్స్ సమాఖ్య సమర్పించింది. యూనియన్ కార్యదర్శి శ్రీ ఎర్రయ్యరాములు ప్రకటించారు. ప్రస్తుతం జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల కార్మికులు తీవ్రనష్టాలకు గురియౌతున్నారని, కేంద్రప్రభుత్వం నియమించిన వేతనాల బోర్డు సిఫార్సులు చేయటానికి ఒకటి రెండు సంవత్సరాలు పట్టవచ్చునని అందువల్ల సిమెంటు కార్మికులకు వెంటనే తాత్కాలిక సహాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఇండియన్ నేషనల్ సిమెంటు కార్మికుల సమాఖ్య డిసెంబర్ 30వ హైదరాబాదులో శ్రీ హన్. ఎస్. త్రివేది అధ్యక్షతన సమావేశమైంది. 1వరిలో సిమెంటు కార్మికులకు పోత్సాహక బోనస్ ఇవ్వాలని ఈ సమావేశంలో తీర్మానించారు ఉత్పత్తి బోనస్, లాభాలలో వాటా సంపత్తి బోనస్ మొదలైన వాటిని గురించి పై సమాఖ్య ఇతర అనుబంధ సంస్థలు న్యాయబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తాయని తెలుస్తూంది.

రుణం కొరకు చిత్తూరు మునిసిపాలిటీ అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 4

త్వత్సాధారణ వర్గ గృహ నిర్మాణ పథకం నిమిత్తం 90 వేల రూపాయల రుణం మంజూరు చేయవలసినదిగా చిత్తూరు మునిసిపాలిటీ కార్మిక ప్రభుత్వాన్ని కోరింది.

ఒక అభిప్రాయం:

ప్రభుత్వం ఆమోదించిన తెలుగు టైప్ రైటర్ లోలోపాలు

అనేక సంవత్సరములు తర్జన భర్జనల పర్యవసానముగా ఒక తెలుగు కీబోర్డును ప్రభుత్వము వారు ఆమోదించినట్టు యిటీవల ఆంధ్రజ్యోతిలో ప్రకటించబడినది దానిని స్థూలముగా పరిశీలించినవుడు, లోగడనున్నచిన్న లోపాలు కనిపించినవి, లోగడనున్నచిన్న లోపాధిక్యము దాని కంటె యిది కొన్ని విషయములలో అభివృద్ధి సాధించినది.

1) ఈ ముద్రాక్షరిపై అక్షరములు ముద్రించుటకు వీలులేని తెలుగు అక్షరములు:

అ) ఇందులో 'హ' వత్తు వేళ్ళాటకివీలు లేదు. అందువలన అర్థక, అర్థి, కిల్వారము మొదలైన మాటలు కొట్టుటకు వీలులేదు

ఆ) వ యొక్క కొమ్ము, తలకట్టు ఒకే ముద్రతో యిమిడ్చినందువల్ల పోవో, పోవు అక్షరములను యీ ముద్రాక్షరిలో ఎంతమాత్రము ముద్రించుటకు వీలులేదు వాటిని మరి యొక రూపములో అక్షరాలా పోవో పోవో ముద్రించవలెను.

ఇ) గొ. కొ. డొ. రొ మొదలగు అక్షరములను గొ. కొ. డొ. రొ గా మాత్రమే ముద్రించవచ్చును. అక్షరాలకు సమైన ఒత్తులు యిముడ్చబడినవి రెండు రకములైన ఒత్తులు లేవు

ఈ) అదే విధముగా వి వి. మి. వి వి. అను అక్షరములను వి వి మి. వి. వి. గానే ముద్రించవలెను అంగా రెండు రకములైన గుడులు లేవు అందువల్ల యీ క్రింది అక్షరములలో భేదములాలా స్వల్పముగా కనపించును వి వి. వి వి

ఉ) యీ ముద్రాక్షరిలో దీర్ఘములకు పొలు పెట్టకపోవడం "హా" యను అక్షరము ప్రాయుటకు అవకాశము లేదు ఒక వేళ ఒకవేళ తి మీద పొలు కొట్టవలసి అది పరిగా అక్షరము లాగా ప్రయోగించవలెను.

1) అతి పరుగామీద ముద్రించడం వల్ల అక్షరము:-

అ) రెండవసు క్రిందికి గాని, పైకి గాని జిప్పి ముడించవలసిన మాటలు

1) ఇలాంటివి ఒక అక్షరముక్రింద పడుటకు మాత్రమే వీలుగా వుండునటు అమర్చుటవలన మజ్జ్రరము కాబ్స్ప్రుడు అనుమాటలు కొట్టవలసి వచ్చినపుడు సిలెండరును క్రిందికి దింపి జాగాయావ పడవలెను.

2. అ చేవిధముగా - ఎత్తైనపైర్యము-మొదలైన మాటలు కొట్టుటకు కూడా సిలెండరును పైకి జరిపి కొట్టవలసి యుండును.

3. లేఖ ధిత్వముగా వచ్చినపుడల్లా అక్షరటేపకే వాడవలసియుండగా వత్తు బండి రకు యీ కీబోర్డులో లేకుండా రేయటము వలన అది కొట్టవలసి వచ్చినపుడల్లా అప్పర్ కేసులో నున్న అక్షర టేపను సిలెండరును పైకి జరిపి కొట్టవలెను. క్యాప్ స్పేసరు వాడవలెను

4. అర నున్నను కూడ యీ కీబోర్డులో నుంచి తొలగించినందువల్ల కీ తిమీద కొట్టవలసిన పొల్లును సిలెండరును పైకి జరిపి బహు ప్రయాసతో ముద్రించవలెను స్పేసీ కారును పొక్కవలెను (బెడ్ కీ కమళ)

కీ బోర్డులో కొత్తగా చేర్చబడినవి అందువలన రకాలు ఒకటి మొదలైన వాటిని ముద్రించవలసిన చిన్నగీత పైకి పరుపట్లుగా సిలెండరును క్రిందికి జరిపి శ్రమతో ముద్రించవలెను.

ఆ) క్యాప్ స్పేసరుమరాడిమాత్రమే ముద్రించవలసిన అక్షరము.

పైన చెప్పిన అంశాలతో క్యాప్ స్పేసరును ఉపయోగించవలెను. లేదా స్పేస్ బార్ పొక్కబడుతూ కొట్టవలెను.

ఇ) అక్షరముల ముద్రణలో స్పేస్ బారు ఉపయోగించవలసిన అవసరములు:-

1. ఫుల్ స్టాప్ మరియు కీలో పంచుటవలన అదనముగా స్పేస్ బారు పొక్కి ఫుల్ స్టాప్ కొట్టుచుండవలెను. లేనిచో వెనుకనున్న అక్షరములకు పాట్లలో అ చుక్క పడిపోవుచుండును (ఫ. త. మాదిరిగా)

స్టాప్‌ల సంఖ్య ఎక్కువ చేయబడిన సందర్భములు:-

అ) అ అను అక్షరమును కొట్టవలసి వచ్చినపుడు ఒక పిడిగాను దాని పక్కన పడు (ఫ్రాన్ గుర్తును వేరుగాను కొట్టవలెను

ఆ) హా. కొట్టవలసి వచ్చినప్పుడు, ఏ కొట్టవలసి వచ్చినపుడు పొలు కొరకు అదనపు కీని పొక్కవలెను

4 అ అక్షరములకూ ఉన్న లోపములు:-

ఏ అక్షరము వున్న కీలోనే ఆ అక్షరము కాలూకు వత్తు కూడా అమర్చబడినందున వేళ్ళకొనుటకు విద్యార్థికి కాఠిన్యము తక్కువగా నున్నది. మొదటి వరుసలోని మొదటి కీ అవత్తు అయిన చివరి వరుసలో 4వ కీ ఖ అక్షరముగా నున్నది అ అ ఇ ఉ.ఊ.ఉ అను ఎక్కువ ఫ్రీక్వెన్సీ గల అక్షరములు మొదటి వరుసలో అప్పర్ కేస్‌లో వుంచుట వలన స్పీడ్ దెబ్బ తినుచున్నది

1. ఈ, ఊ అక్షరములకు పాట్లలో కొట్టవలసిన గీతహల్లు 2 కా, లా, హా మొదలైన వాటికి కొట్టవలసిన దీర్ఘము 3. కొ, హో లో మొదలైన వాటికి కొట్టవలసిన ఒత్తును 4. కా హా వా మొదలైన వాటికి కొట్టవలసిన ఒత్తును. 5 పు అను అక్షరమునకు కొట్టవలసిన కొమ్ము వగైరా కీలు మూడూ కంటె ఎక్కువ పొడుగుగా పెట్టుటవలన పైన కీర్కున్న అక్షరములకు వాటిని తగిలించి విధిగా పరిశీలించిన కొన్నిటికి మిక్కిలి పొడుగుగాను కొన్నిటికి మూసుకొని పోయి పొట్టగాను కనిపించును. అంతేగాక అని వరుసలో ఒక చివరకు వున్నప్పుడు మాత్రమే ఒక దిగి వ్రేలము కంటె ఎక్కువగా కనిపించుటవలన కొలయు నున్నది. యీ కీబోర్డులో వాటిన్నిటిని కీబోర్డుపకు వరుసగా వుంచి యున్నారు. యీ విషయమై కీబోర్డు నిర్మాతలు వివరములను తెలియవలెను

గుడిమెళ్ళ వీరరాఘవాచార్యులు

కాయంటు సెక్రటరీ ది ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్స్)

వలసియున్నది. చిన్న మూలాంతర్ముద్రాక్షరిలోను పెద్ద ముద్రాక్షరిలోను, అక్షరాలారిగారి ముద్రాక్షరిలో కూడ యిట్టి కీలు వరుసల చివరనే వుంచబడినవి.

(బి) అంకెలు, విరామపు గుర్తులు:- తెలుగు ముద్రాక్షరిపుడు కేవలము తెలుగు మాత్రమే ఎప్పుడూ ముద్రించుచూ వుండలేదు. అవసరమైనప్పుడు ఇంగ్లీషు. హిందీకూడా ముద్రించుచూ వుండవలెనుకూడ అందువల్ల అంకెలను, విరామపు గుర్తులను అమర్చునప్పుడు అవి మిగతా కీలకంటే లోతులో పరిపోవునట్లు ప్రత్యేకంగా జరుగుచూడవలెను. లేనిచో పెనిమ్ము తడవ్వి కొనుచూ. ప్రీడు పోలేక పోవుటయే గాక, తప్పులుకూడా కొట్టును. యీ తెలుగు ముద్రాక్షరిలో అంకెలు పైన వరుసలో మొదటి కీ నుండి ప్రారంభించవలెనే కీ నుండి ప్రారంభించవలెనే. అంతేగాక అంకెలలో మన్న అమర్చబడలేదు. అనగా అంకెలకు అక్షరములకు ఒకే మన్న వాడవలెను అగినట్లుగా పైనుంచి కింద వరుసలో సూర్యగా వున్నది.

హిందీ ముద్రాక్షరిలో (రెమింగ్‌టన్ అన్నిఅంకెలు మన్నతోనే అమర్చి వేరుగా అమర్చినారు. అందువలన అంకెలు వరుసగా కొట్టవలసినప్పుడు పిపులాక్ వేసి పెపులేయగలుగుచున్నాము యీ తెలుగు ముద్రాక్షరిలో అట్టి జాగాలేదు కలుగజేయలేదు గనుక పిపులాక్ కీబోర్డులో చూపబడినదో

విరామ గుర్తులు మధ్యలో కొంత వుంచినచోట వుంచినచోట కొంత సౌకర్యముగా వుండి యుండెడివి

రెండు బ్రాకెటు ఒకేచోట కలిపి వుంచుటవలన పరిస్థితి ఏమీ తృప్తికరముగా లేదు ఒకే పాత్రలోనుంచి చక్కనిది పోనివులను అనిన్నీ పలుదనిది పోని చారు అని న్నీ తెప్పినటుగా మారినదే యున్నది అంకెలవర్గంకేతే పన్ (ఆశ్చర్యార్థకము మొదలైనవుర్తులు వుంచవలసిన అవసరము వుండనే వున్నది

6. అక్షరముల మధ్య కావలసిన చోటును గురించి:-

తెలుగు ముద్రాక్షరిలో అక్షరము మధ్య సమముగా చోటు వుండటము లేదని తెప్పుచున్నారు ఆ విధముగా ప్రతి అక్షరమునకు మరియొక అక్షరమునకు నడుమ చోటు ఏర్పరుచుటకు యీ ముద్రాక్షరిలో ఏ విధమైన ఏర్పాటు లేనివలన యీ యోజకులు (డిజైనర్స్) తెలియజేయవలెను

7: ఇతర వివరములు: ఈ తెలుగు ముద్రాక్షరియంత్రములో పాత్ర కాకెలు అమర్చినదీ లేనిది ఇది రిబుల్ పెంటర్ గెడ్ పద్ధతిన పరిశీలయనదీ మరియొక విధముగా పరిశీలయనదీ. మొదలగు వివరములన్ని పరిశీలించినప్పుడు గాని యీ ముద్రాక్షరిపై సమగ్రమైన సమీక్ష చేయుటకు అవకాశ ముండదు

తెలుగు ముద్రాక్షరిపై అనేక సంవత్సరముల అనుభవము గలవారు కలిసి విద్యార్థులకు చేర్చి పరీక్షలకు పంపుచున్న ఉపాధ్యాయుల సలహా తీసుకొన్నచో పైన తెలిపిన లోపములలో అధికభాగము వుండక పోయి యుండెడివి

ఆంధ్రరత్న పంపింగ్ స్కీము ప్రారంభోత్సవం

ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వంపై ఆధార పడటం తగదని ముఖ్యమంత్రి ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, జనవరి 4

స్వయంకృషివల్ల, పారుదలవలన అధికోత్పత్తి పెంచడం మనకు సాధ్యమేనని ప్రభుత్వానికి అర్థీలు చాలుచేసి కొంటే పనులుకావనీ, కష్టపడి పని చేయకుండా లాభాలు పొందాలంటే కుదరదనీ ఆంధ్రరత్న పంపింగ్ స్కీము ప్రారంభోత్సవం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం.ఎల్.సి. అయిన శ్రీ వెరిగళ్ళ సత్యనారాయణ సభాధ్యక్షత వహించారు. పొగూరి తిరుమలరావు స్వాగత వచనాలు పలికారు. జిల్లా పరిషద్ధ్యక్షులు శ్రీ మేడూరి బాగేశ్వరరావు పథకం (ప్రారంభిస్తూ ఈ పథకం పొందడం మంచి విషయం కాదనీ పరకు రోడ్డు నిర్మించాలనీ. అవసరమైతే అయితే కష్టపడి ఇవతల వైపునగల కాలువవల్లో, పొగూరు, మంతక్కి చిర్రావూరు ఇత్యాది గ్రామాలకు విజయవాడతో సంబంధాలు గల్గగలవని అన్నారు

కాలువమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆశీర్వచనాలు పలుకుచూ అవసరమైనప్పుడుగాక ఎప్పుడో నీటిని పైకి తాంగానికి అందజేస్తామంటే అది లోపభూయిష్ఠమైనదనీ, ఈ పంపింగ్ స్కీమునకు ఆంధ్రరత్న, పేరు పెట్టడం కాలా ముదావహమైనదనీ అంశమనీ అన్నారు

ఈ స్కీమునకు సంబంధించిన అభివృద్ధి పంథంకారు స్వాగత వచనాలను సమర్పించారు. ఈస్కీమువల్ల దాదాపు 3 వేల ఎకరాలకు నీరు సంవృద్ధిగా లాగగలదనీ, రెండవ పంటకు గూడ నీరిచ్చే వీలుగా చేయాలనీ అలా అయితే, అధికోత్పత్తి సాధ్యపడుట యేగాక ఈ ప్రాంతపు ఆర్థికాభివృద్ధిగూడ జరుగగలదని ఈ పథకంలో పేర్కొనడం జరిగింది.

ఈ స్కీము అనుమతికు 8 50 00' రూపాయలు ఖర్చు అయిందనీ దాని వల్ల ఏటా ప్రభుత్వానికి 48,000 రూపాయలు లాభం కాగలదనీ అంతేగాక 4,500 టన్నుల ధాన్యం అధికంగా (అనగా 18 అంకలు రూపాయలు) పండునని ఈ స్కీము పథకపు స్థర్గీయ ఆలూరి విశ్వనాథయ్యగారు పుదాదిలాలు వేశారని పి. డబ్ల్యు. డి శాఖ వారు సమర్పించిన వివరాలలో తెలియజేయబడింది.

మంగళగిరి సంతాయతి సమితి అధ్యక్షుడు కృష్ణా జిల్లా పరిషద్ధ్యక్షుడు ప్రసంగించుచూ ఈ పథకమును ఆదర్శప్రాయమైనదనీ, ఈ పథకం ఆంధ్రరత్న పంపింగ్ స్కీము అని పేర్కొనడం సమంజసమ

పత్రికారంగంలో గుత్త పోకడల నిర్మూలనకు తక్షణ చర్యలకై విజ్ఞప్తి

వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ తీర్మానం

పాట్నా, జనవరి 4 (పి. టి. ఐ) వార్తా పత్రికలు, వార్తా సంస్థల యాజమాన్యాన్ని నియంత్రించడానికి కమిషన్ నియామకం చేసిన విషయాన్ని ప్రెస్ కమిషన్ సిఫారసులను అమలుపరచడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే తక్షణ చర్యలకై కోరాలని వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ పేర్కొన్నది.

పత్రికారంగంలో గుత్తాధిపత్యాన్ని నివారించడానికి పత్రికారంగాన్ని పారిశ్రామికులు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించకుండా నిరోధించడానికి కంపెనీల చట్టాన్ని సవరించాలన్న తమ కోర్కెను నేషనల్ కౌన్సిల్ పునరుద్ఘాటించింది.

గత శుక్రవారంనాడు ఇక్కడ ఆమోదించిన ఒక తీర్మానంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ కెనెట్ లోక్ సభ కంపెనీ యాజమాన్యతత్వం పాటిస్తున్న అనిశీతి చర్యలను అంతటపెట్టడానికి కేంద్రప్రభుత్వం గైకొన్న చర్యలను సమర్థించినది.

కెనెట్ లోక్ సభ కంపెనీ ప్రమరించే ప్రెస్సు-ఆఫ్ ఇండియా తదితర పత్రికల నిర్వహణకు ఒకపబ్లిక్ ట్రస్టునేర్పాటు చేయాలని దానిలో ఉద్యోగులకు ప్రాతినిధ్యం వర్కింగ్ జర్నలిస్టులకు క్రియాశీలమైన పాత్ర వహించడానికి అవకాశం కల్పించాలని కోరినది. దేశంలో ప్రస్తుతంగా పత్రికారంగం అభివృద్ధి చెందడానికి తగిన చర్య అవసరమని ప్రెస్ కమిషన్ సిఫారసు చేసిన విషయాన్ని ప్రెస్ కమిషన్ సిఫారసులను నేషనల్ కౌన్సిల్ పేర్కొన్నది.

పత్రికారంగంలో గుత్తాధిపత్యాన్ని నివారించడానికి పత్రికారంగాన్ని పారిశ్రామికులు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించకుండా నిరోధించడానికి కంపెనీ చట్టాన్ని సవరించాలన్న తమ కోర్కెను నేషనల్ కౌన్సిల్ పునరుద్ఘాటించింది.

విద్యార్థినిపై అత్యాచారం

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, జనవరి 4

కుమారి సుబ్బాయమ్మ అనే పౌనిక ప్రభుత్వ జూనియర్ బేసిక్ ట్రైనింగు విద్యార్థినిని ముఖంమీద, ఉదరం మీద తగిలిన దెబ్బలతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడింది.

పోలీసువారి రిపోర్టు ప్రకారం ప్రభుత్వ వై. డి. ఆసుపత్రిలో పంటపుట్టిగా పనిచేస్తున్న కృష్ణమూర్తి అనే ఆసామి ఆమెను కొట్టినట్లు తెలుస్తూంది.

భద్రాచలం పోలీసువారు కేసు రిజిస్టరుచేసి దర్యాప్తు చేస్తున్నారు

బ్యాంక్ సిబ్బంది నిరాహార దీక్ష విరమణ

బొంబాయి, జనవరి 4 (పి. టి. ఐ)

రిజర్వు బ్యాంక్ బాగ్పూర్ శాఖకు చెందిన 5 గురు ఉద్యోగులు, వేతనాలు హెచ్చించాలని కోరుతూ బ్యాంక్ అవరణ యెదుట ఈ నెల 1 నుండి జరుపుతున్న నిరాహార దీక్షను నిన్నటి రోజున విరమించారు.

బ్యాంక్ సిబ్బంది కోరికలను గురించి యూనియన్ ప్రతినిధులతో చర్చించటానికి రిజర్వుబ్యాంక్ గవర్నర్ శాస్త్రి ఇచ్చినందువల్ల నిరాహార దీక్షను విరమించటం జరిగిందని యూనియన్ ప్రతినిధివల్ల తెలుస్తూంది.

చిలకలపూడి వెంకటేశ్వర శర్మ మృతిపట్ల సంతాపం

హైదరాబాద్, జనవరి 4

సంగీత విద్వాన్-గాయక రత్న బ్రహ్మశ్రీ చిలకలపూడి వెంకటేశ్వర శర్మ అస్తమయం ఆంధ్ర సంగీత ప్రపంచానికి తీర్చరాని వెలితి అని భారతీయ కావిమితి సంతాపాన్ని ప్రకటించారు.

శ్రీ శర్మ 1958 సంవత్సరం నుండి విజయవాడలో ఈ సమితి గౌరవ అధ్యక్షులుగా మరియు ప్రతి సంవత్సరం సమితిలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలూ, శాస్త్రీయ సంగీతపు పోటీలు దిగ్విజయంగా నిర్వహించడానికి పాటుపడ్డారు. శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు అవసానమూరి అన్నట్లుండె వీరు అష్టభాషా ప్రవీణులు వేదశాస్త్రాది విద్యలో ఆరితేరినవారు అందరులో గొప్ప రంగస్థల నటుడుగా కీర్తిగాంచారు అనియయం ఆంధ్రనాట్య చరిత్రలో పేర్కొనదగినది ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారి సంగీత పరిషత్తులకూ జలిందియా రేడియోవారికి పరీక్షకులుగా పనిచేశారు."

'ప్రతాప్' లాకౌట్ వ్యవహారంలో కేంద్రం జోక్యానికి అభ్యర్థన

పాట్నా, జనవరి 4 (పి.టి.ఐ)

"కాన్పూర్ లోని హిందీ దిన పత్రిక మేనేజ్‌మెంటు అకస్మాత్తుగా, దురాక్రమణగాను లాకౌట్ చేసింది. వర్కింగు జర్నలిస్టులు, ఇతరసిబ్బందివారికి న్యాయబద్ధంగా లభించవలసిన ప్రయోజనాలు పొందకుండా చేయాలనే ఉద్దేశం సంస్థను మూసివేసినందుకు," ప్రభుత్వం ఈ సందర్భంలో జోక్యం చేసుకోవాలని అభ్యర్థిస్తూ వర్కింగు జర్నలిస్టుల ఇండియన్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ తీర్మానించింది.

సర్దియ గణేశ్ శంకర్ విద్యార్థి సెంట్రల్ ట్రస్టు, ప్రతాప్ పత్రికను ప్రకటిస్తూంది.

ప్రత్యక్షం. ఈ సందర్భంలో నిరాధారమైన ఉపద్రవం జరిగేయాలని నేషనల్ కౌన్సిల్ కోరింది.

పాఠశాల కొరకు భవన నిరాకరణ

హైదరాబాద్, జనవరి 4 (ఎ యస్.యస్)

మార్పు గోదావరి జిల్లా పశ్చిమ రాయికి చెందిన శ్రీ అలమంద వీర రాఘవస్వామి 10 వేల రూపాయలు ఇమ్మంటు చేసే భవనాన్ని పంచాయతీ సమితి పాఠశాల కొరకు నిరాకరించారు.

బోనస్ బిల్లు పరిష్కారం కాకపోవడంపై త్రైపాక్షిక సంఘంలో ఏకాభిప్రాయంలేని స్థితి

ఐ.యన్.టి.యు.సి. కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 4 (పిటిఐ) బోనస్ సమస్యపై బిల్లు ముసాయిదాను పరిశీలించడానికి గాను అధికారం కలిగిన ఇక్కడ సమావేశమైన త్రైపాక్షిక సంఘం, బిల్లు నిబంధనల గురించి ఎటువంటి అంగీకారానికి రాజాలకపోయినదని ఐయన్ టియు సి ప్రభావ కార్యదర్శి శ్రీ జి రామానుజం పేర్కొన్నారు పత్రికా ప్రతినిధులు సమావేశంలో చెప్పారు.

శ్రీ రామానుజం ఐ. యన్. టి. యు. సి ప్రతినిధిగా త్రైపాక్షిక సంఘ సమావేశంలో పాల్గొన్నారు యజమానుల ప్రతినిధులు, కార్మిక సంఘాల స్థాయీ సంఘం గత సమావేశంలో వలెనే మొండిపట్టు విడవాడ లేదని శ్రీ రామానుజం అన్నారు.

బిల్లులోని కొన్నింటిపై ఇరుపక్షాలు తమ తమ మార్పులను ఈ నెల 20వ తేదీలోగా ప్రభుత్వానికి సమర్పించడానికి సమావేశంలో అంగీకరించారనీ ప్రభుత్వం కార్మిక సంఘాలకి చర్యలు గైకొనడానికి అంగీకరించారని ఆయన తెలియచేసారు.

మాక్స్ ముల్లర్ భవనంలో ఫాతిమా చిత్రకళా ప్రదర్శనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 4

ఫాతిమా అహమ్మద్ చిత్రాలు నిన్న సాయంత్రం ఇక్కడ మాక్సుముల్లర్ భవనంలో ప్రదర్శించారు

ఇటీవల ఫాతిమా కూడిన 14 మాతృక చిత్రాలలో, గత సంవత్సరపు పోకడలకంటె విలక్షణమైన మార్పు విశ్వాసం కనిపిస్తూంది.

అంటవగళాలలోని కళాభిమానులకు ఫాతిమా అహమ్మద్ ప్రతిభ సుపరిచితమైంది. దేశంలోని వివిధ ప్రభావ వగళాలలోను, హైదరాబాద్‌లోను. ఆమె చిత్రాలు పెక్కు మారాలు ప్రదర్శించబడినాయి. పలువురు కళా విమర్శకులు ఆమె ప్రతిభా వ్యుత్పన్న శక్తులను శ్లాఘించారు.

ప్రస్తుతం ప్రదర్శించిన ఆమె చిత్రాలలో "ఉన్మాది" ఉత్తమ చిత్రం.

ఈ ప్రదర్శనం జనవరి 15వ తేదీ వరకు పగలు 3 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు తెరచి వుంటుంది ప్రవేశ రుసుము లేదు.

చర్చికప్పుకూలి 61 మంది మరణం

మెక్సికో, జనవరి 4 (ఎ ఎఫ్. పి)

మెక్సికో దేశంలోని రిజా అనే ఒక గ్రామంలో కొత్తగా నిర్మించిన ఒక చర్చి పైకప్పు పార్శ్వభాగం వచ్చిన జన సమూహంపై కూలిపోగా 61 మంది దుర్మరణం చెందారు.

ఉత్తర ప్రదేశ్ నుండి రాష్ట్రానికి కందిపప్పు సరఫరా

హైదరాబాద్, జనవరి 4 (ఎ ఎస్ ఎస్.)

కందిపప్పుధర అధికంగా ఉన్నప్పటికీ ఉత్తరప్రదేశ్ కాపలపవంత వరుకును సరఫరా చేయటానికి సిద్ధంగా వుందని నేడు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. జగన్నాథరెడ్డి పత్రికా విలేకరులకు చెప్పారు.

జంటనగరాలలోను, రాష్ట్రంలో పప్పుదినుసుల విషయంలో నెలకొన్న కొరతను తొలగించడానికి, ప్రభుత్వం కృషి చేయవలసికుండా కృషి చేస్తూంది.

పంజాబ్ రాష్ట్రం 1000 టన్నుల పప్పుదినుసులు సరఫరా చేయటానికి అంగీకరించిందని. వరుకు త్వరలో దొరకగలదని మంత్రి చెప్పారు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వ అధికారి ఒకరు త్వరలో పర్యటించి రాష్ట్రం యొంత వరుకును రవాణా చేయగలుగుతుందో తెలుసుకుంటారని కూడా మంత్రి చెప్పారు. ప్రస్తుతం కందిపప్పును దిగుమతిచేసుకొనే పథకంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందిని యెదుర్కోవలసి వచ్చింది. ఇంతవరకు ఈ పప్పుదినుసులను మధ్యప్రదేశ్ సరఫరా చేస్తూంది ఈ యేడు రాష్ట్రంలో కందిసాగు తక్కువగా ఉన్నట్టు తెలిసినందువల్ల, వీటిని ఎగుమతి చేయకూడదని నిషేధించినట్టు కూడా ఆయన కొట్కొన్నారు

నేటి పాయంత్రానికే నీయే రాష్ట్రాల నుండి యెంత వరుకు చేరేది తెలియగలదని మంత్రి చెప్పారు

ఇటీవల కర్నూలులో జిల్లా కలెక్టరు వె య్యి బస్తాలు పప్పు దినుసులను ప్రాధేయ పరచు కొన్నారని మంత్రి తెలిపారు. ఈ పప్పు దినుసుల స్థానిక ప్రజల వినియోగార్థం పంపిణీ చేయించాలని అజిల్లా కలెక్టరును ఆదేశించినట్టుమంత్రి తెలిపారు.

మహబూబాబాద్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యం విస్తరణ

హైదరాబాద్, జనవరి 4

వరంగల్ జిల్లా మహబూబాబాద్ పట్టణంలో పారిశ్రామిక పరిశ్రమలకు 2 వ్యవసాయ పరిశ్రమలకు 116 ఇండ్లకు, 70 వీధి దీపాలకు మరియు 97,094 రూపాయల వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతి పాదనను విద్యుచ్ఛక్తి మండలి ఛీఫ్ ఇంజనీరు ఆమోదించారు.

విదేశాలకు అమెరికా సహాయం

వాషింగ్టన్ జనవరి 4

అమెరికా విదేశీసహాయ కార్యక్రమం 1964లో కూడా ఉన్నతస్థాయిలో కొనసాగింది. డాలర్లను ఎక్కడెక్కడ ఖర్చుపెట్టాలో ఎక్కడ ఖర్చుచేస్తే మంచి జరుగుతుందో గుర్తించి అలా చేయటం జరిగింది

ఈసంవత్సరారంభంలో ప్రెసిడెంట్ జాన్సన్ "అంతకుముందు కుదించబడిన బడ్జెటును కొద్దిగా పెంచాలని కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రెసిడెంటు కోరిన మొత్తంలో కాంగ్రెసు అతి స్వల్పంగా మాత్రమే తగ్గించింది జూన్ 30లో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సహాయ కార్యక్రమాలకు 219 కోట్ల 50 లక్షల డాలర్లు సైనిక సహాయానికి 105 కోట్ల 50 లక్షల డాలర్లు మంజూరు చేసింది అంతకు ముందు సంవత్సరం 600 కోట్ల డాలర్లు ఆర్థిక సహాయానికి 100 కోట్ల డాలర్లు సైనిక సహాయానికి కాంగ్రెస్ మంజూరు చేసింది.

మూలసహాయ కార్యక్రమాలలో కూడా వచ్చిన మార్పులు బహుస్వల్పం అభివృద్ధి ఋణాలకు వార్షికరుసుము కామన్ మాత్రం చేయటం ఇందులో ముఖ్య విషయం. మొదటి పది సంవత్సరాలకు ఒక్కశాతం రుసుము చెల్లించాలి ఈ పది సంవత్సరాల తరువాత చెల్లించవలసిన పడ్డీ మరుసటి చాల తేలికైనవి.

వచ్చే జూన్ 30లో అంతమయ్యే ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యవసర కార్యక్రమాలకు దీర్ఘకాలిక అభివృద్ధి సహాయానికి, జరిగే సహాయ కార్యక్రమంలో మార్పులు జరిగాయి.

సహాయ నిధులను బాగా పద్దెనిమిదో గా చేసుకొనే దేశాలకు పెచ్చు సహాయం చేయటానికి 1964లో బాగా కృషి జరిగింది. అభివృద్ధి పథకాలను బాగా అమలు జరుపుకొంటున్న పేదు దేశాలకు మొత్తం అమెరికా సహాయంలో మూడింట ఐదు వంతులు సహాయం అందింది ఆ దేశాలు ఇండియా, పాకిస్తాన్, చిలీ, కొలంబియా, సైప్రస్, టునీషియా, టర్కీ. అత్యవసర సహాయంలో మూడింట రెండు వంతులు కొరియా దక్షిణ వియత్నామ్, లావోస్, జోర్డాన్ దేశాలకు అందింది

అమెరికా ఖండంలోని దేశాల ఆర్థిక సాంఘిక అభివృద్ధికి ఉద్దేశించబడిన ప్రగతికి సహాయ నిధుల కార్యక్రమంపట్ల అత్యధిక శ్రద్ధ చూపటం జరుగుతుంది మేలో ప్రెసిడెంట్ జాన్సన్ లాటిన్ అమెరికన్ దేశాల రాయబారులతో మాటాడుతూ, అమెరికా ప్రగతికి సహకార కార్యక్రమం క్రింద 48 కోట్ల డాలర్లపైచిలుకు సహాయాన్ని జాగానం చేసిందని, వచ్చే సంవత్సరంలో ఈ సహాయం ఇబ్బడిగా పెరుగుతుందనీహామీ ఇచ్చారు.

ప్రయివేటు వ్యాపారస్థుల, ప్రయివేటు సంస్థలు తమ అధికారాలను పైపుణ్యాలను వర్తమాన దేశాలలో వినియోగించడానికి 1964లో ఇతోధిక కృషి జరిగింది.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ, యు ఎస్ ఏ. ఐ డి క్రింద అమలు జరుగుతున్న పెట్టుబడుల గ్యారంటీ కార్యక్రమం, ప్రయివేటు వ్యాపారస్థుల హక్కులకు భంగం కలిగిన్న చిక్కులు వగైరా ఇబ్బందుల విషయంలో హామీ ఉన్నది

1964లో కాంగ్రెస్ ఈ గ్యారంటీ పథకాన్ని 18 కోట్ల డాలర్ల మంచి 30కోట్ల డాలర్లకు పెంచింది లాటిన్ అమెరికన్ గృహనిర్మాణ పథకానికి సంబంధించిన మరొక ప్రత్యేక కార్యక్రమంలో గ్యారంటీ ప్రమాణం 16 కోట్ల డాలర్ల మంచి 25కోట్ల డాలర్లకు పెంచబడింది

వర్ధమాన దేశాలలో పెట్టుబడుల అవసరాలను అన్వేషించే పాటిని గురించి పెట్టుబడి దారులకు తెలిపే ఒక పరిశోధన కార్యక్రమాన్ని ఈ అమెరికన్ సహాయసంస్థ ప్రారంభించింది

మరొక ప్రయోగ కార్యక్రమం క్రింద వాణిజ్య రంగంలో విశేష అనుభవంగల మాజీ అమెరికన్ వ్యాపారస్థులు వర్ధమాన దేశాలలో ప్రయివేటువ్యాపారములకు యాజమాన్య విషయాలలో సంప్రదింపులు ఇస్తున్నారు

1964లో ప్రభుత్వ కాపల నిర్మాణ కార్యక్రమంలో ఒక ముఖ్యాంశం వర్ధమాన దేశాలకు అమెరికా ప్రయివేటు పెట్టుబడి పద్ధతులకు అప్పుడివ్వటం అయితే కాంగ్రెసు ఇంకా ఇందుకు సంబంధించిన కాపల నిధిని ఆమోదించలేదు

అనేక అమెరికన్ లాభరహిత సంస్థలు సహకార సంఘాలు పెరిగిన్ వరదతి సంస్థలు తదితర ప్రయివేటు సంస్థలకు గల అనుభవాలు వర్ధమాన దేశాలలో కొత్త సంస్థల నిర్మాణానికి బాగా ఉపయోగపడగలవు అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అధికారుల కంటె ఇటువంటి ప్రయివేటు సంస్థలే అమెరికన్ సహాయ కార్యక్రమాలకు పెచ్చుగా అనుబంధపడుతున్నాయి.

ఇలా 1964 లో సహాయ కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వవ్యయం తగ్గించబడింది. విదేశాలకంటె రుణాల ప్రమాణం పెరిగింది సహాయ నిధులను ఇతర దేశాలలో కంటె అమెరికాలో పరుకులు కొనవచ్చునని పెచ్చుగా పని యోగిస్తున్నారు అమెరికా ఆర్థిక సైనిక, సహాయ ఉద్యోగాలకు దెబ్బ తగలనివిధంగా అంతర్జాతీయ చెల్లింపుల పరిస్థితిని మెరుగుపరచడానికి ఈ పద్ధతి ఉపయోగ పడుతుంది.

పోస్టాఫీసుల వద్ద రద్దీ తగ్గించడానికి చర్యలు

ప్రాంతీయ సలహా సంఘం నిర్ణయాలు

హైదరాబాద్ జనవరి 4

గ్రామాలలోనూ, పట్టణాలలోనూ తపాలా కార్యాలయాలవద్ద రద్దీ తగ్గించటానికి తీసుకోవలసిన చర్యలను, ఆంధ్ర సర్కిల్ కాలూకు తంతి,తపాలా శాఖ ప్రాంతీయ సలహా సంఘం ఆమోదించింది.

సంఘ సమావేశం ఈ రోజున పోస్టు మాస్టర్ జనరల్ కార్యాలయంలో జరిగింది. పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎం. వి. పారంగపాణి అధ్యక్షత వహించారు. పత్రికలు శామీ స్వయంగా తపాలాకార్యాలయాలకు వెళ్లకుండ ఉత్తరాలుతీసుకోటం అవిధంగా తపాలా కార్యాలయాల ముందు జనం మూగే అలవాటును పోత్సహించరాదని ఈ సమావేశంలో పేర్కొనారు. నిజం చెప్పాలంటే ఈ అలవాటు నిజంధనలకు వ్యతిరేకమని పోస్టుమాస్టర్ జనరల్ వివరించారు. అంతగానూ అవసరమనుకుంటే పత్రికలు యేడాదికి 15 రూపాయలు రుసుం చెల్లించి తపాలా కార్యాలయంలో తపాలా పెట్టెలను అద్దెకు తీసుకోవచ్చనీ, రిజిస్టర్డు కాకుండా యితర వాటన్నిటికీ వాటిని వినియోగించవచ్చనీ, పోస్టు మాస్టర్ జనరల్ చెప్పారు.

పత్రికలు టెలిఫోన్ చేసుకునే పద్ధతి పాయం వుండే పబ్లిక్ కాల్ ఆఫీసులో మెసెంజర్లను నియమించే విషయమై పత్రికలు చెప్పిన ఫిర్యాదులను గురించి ముచ్చటిస్తూ టెలిఫోన్ పబ్లిక్ కాల్ ఆఫీసులో వీరిని నియమించటం జరిగిందని శ్రీ పారంగపాణి వివరించారు.

ఆంధ్ర సర్కిల్‌లో తంతి తపాలాల పనితీరు గురించి శ్రీ పారంగపాణి వివరంగా చెప్పారు. వెలూరు, విజయనగరం, గుంటూరులో మూడు టెలిగ్రాఫ్ పబ్లిక్ టెలిఫోన్లను కొత్తగా యేర్పాటు చేశారు. క్రిందటి సెప్టెంబర్ నుండి యివి పనిచేస్తున్నాయి గ్రామాలు, పట్టణాలలో తపాలా కార్యాలయాలను యేర్పాటు చేయటం గురించి ప్రస్తావించి, పట్టణాలలో పబ్లిక్ ఆఫీసులను ఏర్పాటు చేయటంలో నిర్దిష్ట లక్ష్యాన్ని అప్పుడేఅధిగమించడం జరిగిందనీ, ఈ యేడు డిపార్టుమెంటల్ బ్రాంచ్ ఆఫీసులను (400) యేర్పాటు చేసే లక్ష్యాన్ని సాధించగలమనే ఆశ వుందనీ చెప్పారు. 8 పబ్లిక్ ఆఫీసులను యేర్పాటు చేయటం లక్ష్యంకాగా, 30 పబ్లిక్ ఆఫీసులను ఆమోదించారు. ఇంతవరకూ 17 ఆఫీసులను తెరచారు ఈ బ్రాంచ్ ఆఫీసులను హోల్ టైం పబ్లిక్ ఆఫీసులుగా చేశారు కాలుగు టెలిఫోన్ ఎక్స్చేంజీలను ఏర్పాటు చేసారు. 18 పబ్లిక్ కాల్ ఆఫీసుల తెరచారు.

విశాఖపట్టణం బరహంపురం మధ్యా, మదనపల్లి తిరుపతి మధ్యా టెలిప్రింటర్ సర్వీస్‌ను ప్రవేశపెట్టారు హైదరాబాదులో 1965 జనవరి నుండి మలక్‌పేటలో జెనవరి పోస్టాఫీసు పనిచేస్తుందని త్రొత్తగా తెలిపారు. కాగా

ఇండియా ఆహ్వానానికి కోసిగిన్ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 4 (పి టి ఐ.)

ఇండియాను సందర్శించవలసినదిగా కోరుతూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పంపిన ఆహ్వానానికి సోవియట్ ప్రధాని కోసిగిన్ అంగీకరించారు.

సోవియట్ రాష్ట్రాధికారి ఎ ఎల్ రాడియాసోవ్ నేడు ప్రధాని శ్రీ శాస్త్రితో సమావేశమై ఈ విషయాన్ని తెలిపారు

కోసిగిన్ ను ఇక్కడకు ఆహ్వానించినందుకూ, రష్యా ఆహ్వానాన్ని అంగీకరించినందుకూ శ్రీ శాస్త్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సోవియట్ యూనియన్‌లో శ్రీ శాస్త్రి పర్యటన జరిపే తేదీలూ, ఇండియాలో కోసిగిన్ పర్యటన సమయ నిర్ణయం తరువాత నిర్ణయిస్తారు.

సోవియట్ ప్రభుత్వం తరపున వజల తరపున ప్రధాని శాస్త్రి రష్యా దౌత్యాధికారి సమీప సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బొంబాయిలో పోర్టుట్రస్టు కార్మికుల సమ్మె

బొంబాయి జనవరి 4 (పి టి ఐ)

బొంబాయి పోర్టుట్రస్టుకు చెందిన దాదాపు 250 మంది కార్మికులు నిన్నటి అర్ధరాత్రివేళ ఒకరోజు కాంట్రాక్టు ప్రాయమైన సమ్మెను జరిపారు జీతాలకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ, కార్మికులు నేడు పోర్టుట్రస్టు కార్యాలయంవద్ద ప్రదర్శనలు జరిపారు.

పోర్టుట్రస్టు రైల్వేశాఖ కార్యకలాపాలకు సమ్మెవల్ల ప్రతిష్టంభన కలిగింది.

గుజరాత్ గవర్నర్ హైదరాబాద్ పర్యటన

హైదరాబాద్, జనవరి 4

గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ జనవరి 11వ తేదీన ఉదయం 6.15 గంటలకు లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు వస్తారు జనవరి 15వ తేదీన సాయంత్రం 5.40 గంటలకు హైదరాబాద్-పూరి ఎక్స్‌ప్రెస్‌లో తిరిగి హైదరాబాద్ నుండి ముంబాయికు బైలుదేరుతారు ఆయనవగరంలో శాంతిభద్రతలో మకాం చేస్తారు.

యాత్రిక విశ్రాంతి గృహాలు సమాచార శాఖ స్వాధీనం

హైదరాబాద్, జనవరి 4

ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఉస్మాన్ సాగర్ వద్దవున్న పెద్దవిశ్రాంతి గృహం టూరిజమ్‌హోమ్‌లను జనవరి 1వ తేదీనుండి సమాచార పౌరసంబంధాల శాఖ తన అధీనంలోకి తీసుకున్నది. ఈ రెండు విశ్రాంతి గృహాలలో వసతి సౌకర్యాలను ఈ శాఖ జారీ చేస్తుంది.

టూరిజం పథకాల క్రింద నిర్మించబడిన మిగిలిన ప్రదేశాలలో నిర్మించబడిన విశ్రాంతి గృహాలను 1965 జనవరి14వ తేదీనుండి పబ్లిక్ రిలేషన్స్ శాఖనుండి సమాచార పౌరసంబంధాల శాఖ అధీనంలోకి తీసుకుంటుంది.

అలంపూర్, భద్రాచలం, ధర్మపురి శ్రీశైలం, మహానంది, హార్సిలీహిల్స్ లు లేకాక, అహోబిలం, నిలోపేటలు, ఎ పి పోచంపాడు జలాశయం

ఆయా జిల్లా పౌరసంబంధాల అధికారులు, ప్రాంతీయ యాత్రిక సమాచార కేంద్ర అధికారులు ఈ పథకాలను స్వాధీనం చేసుకోవడానికి పర్యాటక శాఖకు జాబితా చేయడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రామప్ప, పాలంపేట, అనుకొండ తిరుగుడు విశ్రాంతి గృహాలమరమ్మతు 1965 జనవరి14వ తేదీనుండి స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.

అధికారులు వేసిన సీలు పగులగొట్టిన ఇద్దరు వ్యాపారస్థుల అరెస్టు

బెయిలు గడువు 27వ తేదీవరకు పొడిగింపు

బొంబాయి జనవరి 4 (పి.టి.ఐ)

గత నెల 3 వ తేదీన అదాయంపన్ను అధికారులు సీలు వేసిన ఉక్కు కప్పబోర్డును అక్రమంగా పగులగొట్టారనే నేరం ఆరోపించబడిన ఇద్దరు బొంబాయి వ్యాపారస్థుల బెయిలుగడువు శాన్నాని యీ నెల 27 వ తేది వరకు పొడిగిస్తూ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ వి.వి.అధవలే నేడు ఉత్తర్వు చేశారు.

గుప్తధనాన్ని బయటకు తీయాలనే ప్రయత్నంలో అదాయం పన్ను అధికారులు గత అక్టోబర్ 3 న బొంబాయి బొంబాయిలోని అనేక మంది వ్యాపారుల నివాసాలను సోదా చేస్తున్న సమయం పొరపాటులకు తెలిసినదే.

మూల్ చంద్ పెనుమల్ గిరిధర్ లాల్ పేవంద్రన్ అనే ఇద్దరు వ్యాపారులు జి మూల్ చంద్ అండ్ కో అనే పేరుతో వ్యాపారం సాగిస్తున్నారు. గత నెల 30 వ తేదీన అదాయం పన్ను అధికారులు యీ కంపెనీ అవరణను సోదా చేశారు

సోదా సమయంలో ఒక ఉక్కు కప్పబోర్డు, బందోబస్తుతో కాపలా వుండటం వల్ల అదాయం పన్ను అధికారులు ఆ పెట్టెలకు ఇద్దరు పహరా సమక్షంలో సీలు వేశారు.

మరుసటిరోజు మళ్ళీ యీ కంపెనీలో సోదాకై వెళ్ళినప్పుడు, ఉక్కు కప్పబోర్డుకు వేసిన సీలు పగులగొట్టి ఉన్నట్టు అదాయం పన్ను అధికారులు కనుగొన్నారు. ఆ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదుచేయగా జస్టిస్ సి. 416 క్రిమినల్ యీ వ్యాపారస్థులపై కేసు నమోదు చేశారు

ఈ నెల రెండవ తేదీన నిందితులిద్దరు సమంతట తామే పోలీసు స్టేషన్‌లో లొంగిపోయారని వారిని అరెస్టు చేసి తరువాత బెయిలుపై విడుదల చేశామని పోలీసులు చెప్పారు.

అయూబ్ ఖాన్‌కు మౌలానా మసూదీ అభినందనలు

శ్రీనగర్ జనవరి 3 (పిటిఐ)

షేక్ అబ్దుల్లా పన్నిన హత్య సహకుడు, శాంతిభద్రత సంఘ సభ్యుడు అయిన మౌలానా మసూదీ, పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ఎన్నికపట్ల అయనకు అభినందిస్తూ ఒక సందేశం పంపారు.

"మీరు ఘనవిజయం పొందించినందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.

ఇండియా-పాకిస్తాన్‌లమధ్య మైత్రి, శాంతియుత సంబంధాలకు మీ ఎన్నిక తోడ్పడగలదని భగవంతుని ప్రార్థిస్తున్నాను" అని మౌలానా మసూదీ తమ సందేశంలో పేర్కొన్నారు.

ఆర్.ఎల్. నరశింహం ప్రమాణ స్వీకారం

పాట్నా జనవరి 4 (పి టి ఐ)

హైకోర్టు ప్రధాన పాట్నా న్యాయమూర్తిగా శ్రీ ఆర్.ఎల్. నరసింహం నేడు రాజభవన్‌లోని దర్బార్ హాలులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రమాణ స్వీకారం చేశారు.

బీహార్ గవర్నర్ శ్రీ ఎ ఎస్ అయ్యంగార్ ప్రధాన న్యాయమూర్తి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

పాట్నా హైకోర్టు న్యాయమూర్తులు బీహార్ అడ్వకేటు జనరల్ శ్రీ మహావీర్ ప్రసాద్, ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహె, పరిషత్ మంత్రులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనారు.

ఆకాశవాణి

బుధవారం 6-1-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ 6.30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 భక్తిరంజని: 6.55 సూక్తిముక్తావళి 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీత రసవాహిని (భక్తిగీతాలు) 7.30 వయోలిన్ త్రయము 7.45 విశేష వార్తలు యెల్లప్పాజాధిక్ బారిటోన్ 8.00 ఆంగ్లములో వార్తలు 8.15 లలిత సంగీతం: కె. శారద 8.30 లాంతా సుప్రభాతం 9.00 కాశీవరణ మూడవ, ప్రసార సమాప్తి.

మ 11.45 ఉన్నత పాఠశాలకు కర్టూ 12.15 హైదరాబాద్ బి వరకు 12.30 కార్మికుల కార్యక్రమము విజయవాడనుండి రిలే 1.00 మహిళా సమాజం 1.30 జడేగులాం అలిఖాన్ 1.40 హిందీలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు 2.00 కాశీవరణ మూడవ, 2.10 ఉర్దూలో వార్తలు 2.20 విశేష వార్తలు యెల్లప్పాజాధిక్ బారిటోన్ 2.30 ప్రసార సమాప్తి.

సా 6.00 స్థానిక ప్రకటనలు 6.01 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రస్తుతాంశం 6.20 హైదరాబాద్ బి వరకు 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ బి వరకు 7.30 చిత్రకదంబం 8.00 కాటక విజయవాడ నుండి రిలే 8.30 త్యోత్సాహ వర్షే, ఖయాల్ 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు 9.45 కాటక ఉర్దూ 10.15 విశేష వార్తలు యెల్లప్పాజాధిక్ బారిటోన్ 10.30 ఆంగ్లములో వార్తలు 10.35 కాశీవరణ మూడవ, ప్రసార సమాప్తి, జగణమన.

హైదరాబాద్-బి

కడప

260.8 మీ (1150 కిలో సై)

విశాఖపట్నం

322.6

ఎ.ఐ.సి.సి. కార్యాలయం దుర్గాపూర్ తరలింపు

కాంగ్రెస్‌నగర్ (దుర్గాపూర్), జనవరి 4 పిటిఐ

ఎ.ఐ.సి.సి. కార్యాలయాన్ని ఢిల్లీ నుండి కాంగ్రెస్ నగర్‌కు నేడు తరలించడంతో, భారత జాతీయ కాంగ్రెస్ రజత మహోత్సవాలకు రంగం ప్రారంభమైంది.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నేటి నుండి ఇక్కడ ప్రారంభమౌతున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఇక్కడ జాతీయ జెండా ఎగురవేస్తారు. కార్యవర్గ సమావేశం ఈ నెల 26 వ తేదీ వరకు జరుగుతుంది.

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఎ.ఐ.సి.సి. కార్యాలయ సిబ్బంది నేటి ఉదయం ఇక్కడికి చేరుకున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గం సభ్యులు, అగ్రగామి నాయకులు రేపు వస్తారు. ఉక్కు కర్మాగార పట్టణమైన దుర్గాపూర్ శివార్లలో నిర్మించిన కాంగ్రెస్‌నగర్‌లో కాంగ్రెస్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఐదారు రోజులముందే కోలాహలంగా ఉంది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ కాంగ్రెస్ నగర్‌లో సభ్యులను నేడు మరొకసారి కలిశారు.

ఎ.ఐ.సి.సి. కోశాధికారి, కార్యదర్శులు మరియు సభ్యుడుఅయిన శ్రీ అచ్యుత్ భోస్, నేటి పాయింట్ ప్రాంతం ఇక్కడకు కేంద్రమంత్రులు శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ యస్. నంజప్ప, శ్రీ సుబ్రహ్మణ్యం, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మహారాష్ట్ర ముఖ్యమంత్రులు నేడు ఇక్కడకు రానున్న వారిలో ప్రముఖులు. ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద్ పట్నాయక్ కూడా నేడు వస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ఇతర నాయకులు బుధవారం ఉదయం వస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 11 గంటలకు కార్యవర్గ సమావేశం ప్రారంభమౌతుంది. శ్రీ కామరాజ్ కంగన్‌తానుంది. ప్రధాని శాస్త్రి ఢిల్లీ నుండి వస్తారు. కాంగ్రెస్‌నగర్ కు అడుమైళ్ళ దూరంలోని బరాగడ్ నుండి కార్యదర్శి కాంగ్రెస్‌నగర్ కు ఉరేగింపుగా తీసుకువెడతారు.

కార్యవర్గ సభ్యులతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రధాని కూడా గుడి వేలలో బసచేస్తారు. శాస్త్రి మరి ముఖ్యమంత్రులు, ఎ.ఐ.సి.సి. సభ్యులు కూడా గుడి వేలలో ఉంటారు.

సభా మంటపాన్ని అలంకరించి తుది మెరుగులు దిద్దడానికై దాదాపు వేలు మంది కళాకారులు రేయింబవళ్ళు పని చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో గృహనిర్మాణకార్యక్రమం

హైదరాబాద్, జనవరి 4 (ఎ.ఎస్.ఎస్)

రాష్ట్రంలో కొన్ని పంచాయతీ సమితులు గ్రామీణ ప్రాంతాల గృహనిర్మాణ పథకాన్ని ఔత్ హౌసింగ్ డైరెక్టరు సర్వేక్షణక్రింద అమలు జరుపుతున్నాయి.

1957వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం క్రింద రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 450 గ్రామాలలో గృహనిర్మాణ కార్యక్రమం చేపట్టాలని సంకల్పించిన్నట్టు అధికార ప్రతినిధి ఒకరు తెలియచేశారు. ఈ పథకం క్రింద ఒక్కొక్క గృహనిర్మాణానికి అయ్యే వ్యయంలో మూడింట రెండు వంతుల మొత్తాన్ని 2వేల రూపాయలకు మించకుండా ప్రభుత్వం రుణంగా ఇస్తుంది. ఈ రుణాన్ని 20 సంవత్సరాలలో వాయిదాల పద్ధతిపై తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

ఇళ్ళ మరమ్మతులకు కూడా రుణాలు మంజూరు ఈ పథకం అవకాశం కల్పిస్తున్నది.

అభినవ తిక్కన జన్మదినోత్సవం

పామర్రు, జనవరి 4

భారతీయసమితి ఆధ్వర్యమున ఇటీవల కృష్ణా జిల్లా పామర్రులో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో అభినవ తిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి జన్మదినోత్సవం జరిగింది. సభా సావధాని శ్రీ కె. వీరభద్రప్పకవి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కోగంటి శ్రీరాములు, దేవ ప్రార్థన చేశారు. విద్యార్థులు గౌరవ శ్రీబండారు తమ్మయ్య ప్రారంభోత్సవము జరిపారు.

భారతి మిత్ర కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గామల్లి కార్జునరావు స్వాగతం చెప్పి సభ్యులు సంపిన గద్య పద్య సంకలనములను జదివారు శ్రీమతి వి. చంద్రకాంతమ్మ, శ్రీయుతులు కోడూరి శ్రీరాములు, చలపాని లక్ష్మీ బాలాయణవర్మ ప్రశంసా పద్యములను చదివారు.

శ్రీయుతులు టి. విరాంజనేయులు, వి. హేమాంబాదాసు, హెచ్. తిమ్మరుసు, కీర్తిదాసు భాష్యాసేవకగోపయ్యా చారు, శ్రీ దుర్గామల్లి కార్జునరావు భారతి సమితి తరపున వందన సమర్పణ చేశారు.

ఆలంపలిలో దొంగతనాలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, జనవరి 4

విశాఖపట్నం పంచాయతి సమితి పరిధిలో చెందిన ఆలంపల్లి గ్రామంలో గత 15 రోజుల నుండి చోరీ వేరాలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రింట శాంతారెడ్డి ఇంటిలో జరిగిన చోరీలో దాదాపు 16 వందల మంచి రెండు వేలు రూపాయలు విలువగల ధాన్యం, వస్త్రాలు మొత్తం దొంగిలించుకుపోయినట్టు తెలుస్తోంది. అంతకు రెండు ఇండ్లలో జరిగిన దొంగతనంలో దాదాపు ఐదువందల మంచి 800 రూపాయలు విలువగల వస్త్రాలు, పాత్రలు దొంగిలించారు. మరొక చోట వేంపుడు రెండువందల రూపాయలు విలువగల వస్తువులు మొత్తంగా దొంగిలించారు.

పంజాబుకు అమెరికా విరాళంగా యిచ్చిన సంచారకంటి ఆస్పత్రి

న్యూఢిల్లీ, జనవరి 4

